# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

18.2.2026 బుధవారం wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 216 | పేజీలు : 11 Pages : 11 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా

# హైదరాబాద్



### నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం

- జీవవిజ్ఞాన రంగంలో 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముం ఓదుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. మిగతా 2 లో



## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన ఎంపిక
- ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక

3



## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ : డిప్యూటీ సీఎం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

మిగతా 2 లో

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

### క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి

- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు.

2





## నేటి నుంచి 4వ తెలంగాణ పోలీస్ క్రీడలు

2

## హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి


### ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం

హర్యానా రాష్ట్రంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కురుక్షేత్ర (నిట్ కురుక్షేత్ర)లో తెలంగాణకు చెందిన విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామానికి చెందిన అంగోత్ శివ నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.



2

## ఐబొమ్మ రవికి కఠిన షరతుల బెయిల్



- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుక పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం.

2

## లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- చైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- తొర్రూరు చేజారడంతో ఎర్రబెల్లి కన్నీరు

3





## ఘనంగా కేసీఆర్ బర్త్‌డే


తెలంగాణ భవన్‌లో 72 కిలోల భారీ కేక్ కట్ చేసిన నేతలు

3


## పెట్రోల్ పోసి మహిళ హత్యకు పన్నాగం

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2



## సోషల్ మీడియాకు 'వయసు' కత్తెర



- కేంద్రం కీలక యోచన!
- చిన్నారుల వినియోగంపై పరిమితులు..
- టెక్ కంపెనీలతో చర్చలు
- డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అడిక్షన్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు

సామాజిక మాధ్యమాల వినియోగం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. సోషల్ మీడియా వినియోగంపై వయసుల వారీ పరిమితులు (ఏజ్ బేస్డ్‌రిస్ట్రిక్షన్స్) విధించే దిశగా అడుగులు వేస్తోంది. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో భాగంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

4

## భారత్ - ఫ్రాన్స్ సరికొత్త రక్షణ శకం

4

- రూ. 3.25 లక్షల కోట్ల రఫేల్ మెగా డీల్‌పై ముందడుగు..
- 114 యుద్ధ విమానాల కొనుగోలుకు రంగం సిద్ధం
- 96 విమానాలు భారత్‌లోనే తయారీ!
- మెక్రాన్‌తో ముంబైలో మోదీ భేటీ





# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

మొదటి పేజీ తరువాయి

యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవికి షరతులతో బెయిల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

## ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నీట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# పెట్రోల్ పోసి మహిళ హత్యకు పన్నాగం

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17:** వివాహితను ఓ ఉన్మాది హత్య చేసేందుకు యత్నించిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు మండలానికి చెందిన ఓ మహిళ తన భర్తతో మనస్పర్థల కారణంగా వేరుగా ఉంటుంది. ఇద్దరు పిల్లలను వసతిగృహంలో చదివిస్తూ స్థానికంగా కూరగాయల దుకాణం నడిపిస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో అంజయ్య అనే వ్యక్తి.. సదురు మహిళతో సాన్నిహిత్యం పెంచుకున్నాడు. తనను వివాహం చేసుకోవాలని ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె తనకు ఇది వరకే వివాహమైందని.. భర్త, పిల్లలు ఉన్నారని చెప్పి హైదరాబాద్‌కు మకాం మార్చింది. ఇటీవల ఆ మహిళ మహబూబాబాద్‌లో ఉంటున్న తన తల్లి ఇంటికి వచ్చి ఉంటుంది. సమాచారం తెలుసుకున్న అంజయ్య అక్కడికి వచ్చి తనను నిరాకరించిందన్న కోపంతో ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ క్రమంలో అంజయ్యకు మంటలు అంటుకున్నాయి. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మొదట పట్టణ ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మహిళ తల్లి ఫిర్యాదు మేరకు అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి




ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ప్లాట్‌ఫార్మ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# రేపు ఢిల్లీకి సీఎం బృందం

## కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

## కేబినేట్‌లో మార్పులు, చేర్పులపై ఊహాగానాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# నేటి నుంచి 4వ తెలంగాణ పోలీస్ క్రీడలు

## సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్




**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆతిథ్యమిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ తెలిపారు. ఫిబ్రవరి 18న సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. గచ్చిబౌలి స్టేడియం, దుర్గం చెరువు, ఎల్‌బి స్టేడియం, సైబరాబాద్ షూటింగ్ రేంజ్‌లలో వివిధ క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 20న క్రీడాకారులందరితో కలిసి నిర్వహించే 'బడా ఖానా', సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. ఈ క్రీడలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించి, వసతి, భోజనం, రవాణా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3 కమిషనరేట్లు, 7 పోలీస్ జోన్లు, అలాగే గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీస్, టీఎస్ఎస్పీ బెటాలియన్లు తదితర ప్రత్యేక విభాగాల నుంచి మొత్తం 2,532 మంది క్రీడాకారులు?? ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వీరిలో 1,933 మంది పురుషులు, 599 మంది మహిళా సిబ్బంది ఉన్నారు.ఈ రాష్ట్ర స్థాయి క్రీడల్లో మొత్తం 31 రకాల పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో అ÷-లథెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, జుడో, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, క్రాస్ కంట్రీ, యోగా, ఆర్చరీ, సెపక్ తక్రా, సైక్లింగ్, ఫెన్సింగ్, మల్లఖాంబ్, పెన్కాక్ సిలాట్, తైక్వాండో, వుషు మరియు ట్రయాథ్లాన్ వంటి మొత్తం 31 రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా, వైద్య సదుపాయాలు పకడ్బందీగా కల్పించామని, ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను పెంపొందించడంతో పాటు వృత్తి ఒత్తిడికి ఉపశమనం కలిగిస్తాయని సీపీ పేర్కొన్నారు.క్రీడాకారుల సౌకర్యార్థం తెలంగాణ పోలీస్ అకాడమీ లోని బ్లాకుల్లో 806 పడకలతో వసతి కల్పించారు. అధికారుల హోదాను అనుసరించి ప్రత్యేక వసతి బ్లాకులు కేటాయించడమే కాకుండా, పౌష్టికాహారం అందించేలా మెనూను స్వయంగా పర్యవేక్షిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, క్రీడాకారుల రవాణా, భోజనం మరియు వైద్య సదుపాయాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సీపీ ఆదేశించారు. ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వృత్తిపరమైన ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని ఆయన తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ బర్త్‌డే

- తెలంగాణ భవన్‌లో 72 కిలోల భారీ కేక్ కట్ చేసిన నేతలు
- ముమ్మాటికీ కేసీఆర్ 'తెలంగాణ జాతిపిత' : కేటీఆర్
- మూడేళ్ల తర్వాత వచ్చేది మా ప్రభుత్వమే.. మళ్లీ కేసీఆరే సీఎం: తలసాని ధీమా



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ వయసును పురస్కరించుకుని పార్టీ నేతలు 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి కేటీఆర్ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామన్న ప్రత్యర్థుల వ్యాఖ్యలపై మండిపడుతూ.. "తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు.. దాన్ని ఎవ్వరూ చెరపలేరు" అని స్పష్టం చేశారు. కేసీఆర్ ఎన్నడూ తానూ జాతిపితనని చెప్పుకోలేదని, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన 'బాపు' లాంటి వ్యక్తి కాబట్టే ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. "తెలంగాణలో రెండు జాతులే ఉన్నాయి.. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండోది ద్రోహుల జాతి. కేసీఆర్ ఒక శిఖరం వంటి వారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన వ్యక్తిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ప్రస్తుత పాలకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మూడేళ్ల తర్వాత మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా లేవని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. వేడుకల్లో భాగంగా కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని, తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- ఛైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- తొర్రూరు చేజారడంతో ఎర్రబెల్లి కన్నీరు



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17:** ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు.అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక
- ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** హైదరాబాద్ మహానగర పరిధిలోని పేదలకు గూడు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణానికి సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. మంగళవారం సచివాలయంలో ఇన్‌ఛార్జ్ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నగరంలోని మురికివాడల్లో నివసించే నిరుపేదలు తమ జీవనోపాధి దృష్ట్యా దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని గుర్తించిన ప్రభుత్వం, వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే 5 నుంచి 10 అంతస్తుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని యోచిస్తోంది. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు, కలెక్టర్లు సమన్వయంతో పది రోజుల్లోగా అనువైన స్థలాలను గుర్తించి నివేదిక అందజేయాలని సూచించారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరిన జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇండ్ల స్థానంలో కూడా నూతన గృహాలను నిర్మించే అంశాన్ని తదుపరి క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇక సొంతంగా ఇండ్ల స్థలాలు కలిగి ఉన్న 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ఇండ్లను లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేస్తామని, మార్చి చివరి నాటికి అర్హులైన పేదలను గుర్తించి కేటాయింపులు పూర్తి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. అదే సమయంలో బోగస్ లబ్ధిదారులను ఏరివేసి, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హులకే ఇండ్లు దక్కేలా చూడాలని ఆదేశించారు. మరోవైపు మధ్యతరగతి ప్రజల కోసం ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య ప్రాంతాల్లో ప్రత్యేక 'అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ'ని తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలో కేపీహెచ్‌బీ తరహాలో నిర్మించిన విధంగానే మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో ఇండ్లు నిర్మించడానికి నాలుగు ప్రధాన ప్రాంతాల్లో స్థలాలను సేకరించాలని సూచించారు. ఈ సమీక్షలో హౌసింగ్ కార్యదర్శి వీపీ గౌతమ్, పలు జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# 20న గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్ 2026



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనిబాలాదేవి ఆహ్వానించారు. తెలంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కీడలల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.



# శాంసంగ్ 'ఏఐ' ఫోన్ల జాతర

## భారత్‌లో ప్రీ-రిజర్వేషన్లు షురూ!

**ఫిబ్రవరి 25న కాలిఫోర్నియాలో 'గెలాక్సీ అన్‌ప్యాక్డ్'**

## రూ. 999 కే వీఐపీ పాస్

**ముందుగా బుక్ చేసుకుంటే రూ. 2,699 విలువైన ప్రయోజనాలు**

**గురుగ్రామ్, ఫిబ్రవరి 17:** ప్రపంచ స్మార్ట్‌ఫోన్ దిగ్గజం శాంసంగ్, తన అత్యంత శక్తివంతమైన ఏఐ (AI) ఫోన్లను మార్కెట్లోకి విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది. తన తదుపరి తరం గెలాక్సీ 'ఎస్' సిరీస్ (Galaxy S26) ఫోన్లను ఫిబ్రవరి 25న కాలిఫోర్నియాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో జరగనున్న 'గెలాక్సీ అన్‌ప్యాక్డ్ 2026' వేదికపై ఆవిష్కరించనున్నట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో, భారతీయ వినియోగదారుల కోసం ప్రత్యేక ప్రీ-రిజర్వేషన్ విండోను శాంసంగ్ మంగళవారం ప్రారంభించింది.

**కేవలం రూ. 999 తో రిజర్వేషన్**

భారత మార్కెట్లో తన పట్టును మరింత బలోపేతం చేసుకునే దిశగా శాంసంగ్ ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. ఆసక్తి ఉన్న వినియోగదారులు రూ.999 టోకెన్ అమౌంట్ (రీఫండబుల్) చెల్లించి తమ పేరును రిజర్వ్ చేసుకోవచ్చు. దీని ద్వారా కస్టమర్లకు 'నెక్స్ట్ గెలాక్సీ వీఐపీ పాస్' లభిస్తుంది. శాంసంగ్ అధికారిక వెబ్‌సైట్ (Samsung.com), శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన రిటైల్ కేంద్రాల నుంచి బుకింగ్ చేసుకునే సదుపాయం ఉంది.

**బంపర్ ఆఫర్లు.. ప్రయోజనాలు**


ముందుగా రిజర్వ్ చేసుకున్న వినియోగదారులకు ఫోన్ కొనుగోలు సమయంలో రూ.2,699 విలువైన ఈ-స్టోర్ వోచర్లు లభిస్తాయని సంస్థ తెలిపింది. వీటితో పాటు పాత ఫోన్ల మార్పిడిపై అత్యుత్తమ ఎక్స్ఛేంజ్ విలువ, ప్రత్యేక రంగుల ఎంపిక, మరియు శాంసంగ్ కేర్ ప్లస్ (ఝఎంబఅస్త్ర ఝతీవం) వంటి సదుపాయాలను రాయితీ ధరకే పొందే అవకాశం ఉంది.

**ఏఐ యుగంలో కొత్త విప్లవం**

ఈ ఏడాది లాంచ్ కాబోయే ఫోన్లు కేవలం హార్డ్‌వేర్ పరంగానే కాకుండా, సాఫ్ట్‌వేర్ పరంగా 'గెలాక్సీ ఏఐ' (Galaxy AI) తో సరికొత్త విప్లవాన్ని సృష్టించనున్నాయి. రోజువారీ పనులను సులభతరం చేసేలా, వినియోగదారుల అవసరాలను ఇట్టే గుర్తించేలా ఈ ఫోన్లను రూపొందించినట్లు శాంసంగ్ పేర్కొంది. ముఖ్యంగా కెమెరాలో ఏఐ ఆధారిత పోస్ట్ ప్రాసెసింగ్, లో-లైట్ వీడియో క్యాప్చర్ వంటి ఫీచర్లు ఫోటోగ్రఫీ ప్రియులను ఆకట్టుకోనున్నాయి.

**అంచనా వేస్తున్న మోడళ్లు**

ఫిబ్రవరి 25న జరగబోయే ఈవెంట్‌లో గెలాక్సీ ఎస్26, ఎస్26 ప్లస్ మరియు ప్రీమియం మోడల్ అయిన గెలాక్సీ ఎస్26 అల్ట్రాలను శాంసంగ్ విడుదల చేయనుంది. అల్ట్రా మోడల్‌లో క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 చిప్‌సెట్ మరియు అదునాతన డిస్‌ప్లే టెక్నాలజీని ఆశించవచ్చు.




# మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

**ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ ఛైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | బుధవారం 18 ఫిబ్రవరి 2026



www.netisakshi.com 9666052221 16 February, 2026

NETI SAKSHI

కలెక్టర్ శివతాండవ స్తోత్రం

• మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలోని శివార్చన స్టేజ్ వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శివ తాండవ స్తోత్రాన్ని ఆలపించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలోని శివార్చన స్టేజ్ వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శివ తాండవ స్తోత్రాన్ని ఆలపించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలోని శివార్చన స్టేజ్ వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శివ తాండవ స్తోత్రాన్ని ఆలపించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలోని

## సంపాదకీయం

# వన్యప్రాణులను కాపాడుకుందాం!

**వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయంటే.. అవి దారి తప్పాయని కాదు, మనం వాటి దారిని మూసేశామని అర్థం. నేడు పులులు గడప వరకు వస్తున్నాయి, ఏనుగులు పంట పొలాలను తొక్కుతున్నాయి, కోతులు ఇళ్లపై పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ప్రకృతి మనిషిపై తిరుగుబాటు చేస్తోందా అన్న సందేహం కలగక మానదు. నిజానికి, ఇది ప్రకృతి చేస్తున్న తిరుగుబాటు కాదు.. మనిషి చేస్తున్న విధ్వంసానికి ప్రకృతి ఇస్తున్న ప్రతిస్పందన మాత్రమే.**

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవి పందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# భారత్ - ఫ్రాన్స్ సరికొత్త రక్షణ శకం

- రూ. 3.25 లక్షల కోట్ల రఫేల్ మెగా డీల్‌పై ముందడుగు..
- 114 యుద్ధ విమానాల కొనుగోలుకు రంగం సిద్ధం..
- 96 విమానాలు భారత్‌లోనే తయారీ!
- మెక్రాన్‌తో ముంబైలో మోదీ భేటీ



**ముంబై, ఫిబ్రవరి 17:** భారత పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముంబైలో భేటీ అయ్యారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి మెక్రాన్ ముంబైకి వచ్చారు. దీంతో ప్రధాని మోదీ మహారాష్ట్ర లోక్‌భవన్‌కు మంగళవారం మధ్యాహ్నం చేరుకుని మెక్రాన్‌కు సాదర స్వాగతం పలికారు. లోక్‌భవన్ వద్ద ప్రధానికి మహారాష్ట్ర, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ స్వాగతం పలికారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో సమావేశమయ్యేందుకు ప్రధానమంత్రి మోదీ మహారాష్ట్ర భవన్‌కు చేరుకున్నారని, ఆయనకు సాదర స్వాగతం పలికామని ఆచార దేవ్‌వ్రత్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. మెక్రాన్ తన పర్యటనలో భాగంగా ఫస్ట్ లేడీ బ్రిగిట్టె మెక్రాన్‌తో కలిసి మంగళవారం ఉదయం తేజ్ హోటల్ వద్ద 2008 ముంబై ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. మెక్రాన్ పర్యటనను స్వాగతిస్తూ ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా మంగళవారం ఉదయం పోస్ట్ పెట్టారు. మెక్రాన్‌కు స్వాగతమని, ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య చర్చలు వివిధ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నామని అన్నారు. ముంబై, ఢిల్లీలో మెక్రాన్‌తో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్టు మోదీ పేర్కొన్నారు. మెక్రాన్ భారత్ పర్యటనలో భాగంగా ఈనెల 19న ఢిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొంటారు. మెక్రాన్-మోదీ మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల్లో భారత్‌కు 114 రఫేల్ యుద్ధ విమానాల సరాఫరాకు ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం దేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలువనుంది.

# సోషల్ మీడియాకు 'వయసు' కత్తెర

- కేంద్రం కీలక యోచన!
- చిన్నారుల వినియోగంపై పరిమితులు..
- టెక్ కంపెనీలతో చర్చలు
- డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అడిక్షన్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సామాజిక మాధ్యమాల వినియోగం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. సోషల్ మీడియా వినియోగంపై వయసుల వారీ పరిమితులు (ఏజ్‌బేస్డ్‌రిస్ట్రిక్షన్స్) విధించే దిశగా అడుగులు వేస్తోంది. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో భాగంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

### అవసరమని భావిస్తున్నాం: కేంద్ర మంత్రి

ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలపై డీప్‌ఫేక్‌లు, అసభ్యకర కంటెంట్ పెరుగుతున్న నేపథ్యంలో వయసు ఆధారిత నియంత్రణలు తప్పనిసరి అని మంత్రి పేర్కొన్నారు. "మేం ప్రస్తుతం వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతో చర్చలు జరుపుతున్నాం. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ వంటి దేశాలు చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం లేదా కఠిన నియంత్రణలు విధించాయి. భారతదేశంలో కూడా ఇటువంటి నియంత్రణ వ్యవస్థ అవసరమని మేము భావిస్తున్నాం" అని ఆయన వివరించారు. ఇటీవల బడ్జెట్ సందర్భంగా ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే కూడా దేశంలో పెరుగుతున్న 'డిజిటల్ అడిక్షన్'పై ఆందోళన వ్యక్తం చేసింది. యువతలో స్మార్ట్‌ఫోన్ల వ్యసనాన్ని తగ్గించేందుకు వయసు ఆధారిత సోషల్ మీడియా అందుబాటు వ్యవస్థ ఉండాలని సిఫార్సు చేసింది. పలువురు ఎంపీలు సైతం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తడం గమనార్హం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రాథమిక సంప్రదింపుల దశలో ఉంది. కాగా, వినియోగదారుల వయసును ఎలా నిర్ధారించాలి? చిన్నారులకు హానికరమైన కంటెంట్ చేరకుండా టెక్ సంస్థలు ఎటువంటి సాంకేతిక మార్పులు చేయాలి? అనే అంశాలపై ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి ఒక సమగ్రమైన మార్గదర్శకాలను కేంద్రం విడుదల చేసే అవకాశం ఉంది.



# ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

### నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్దార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్దార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్దార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీంను ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్దార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం.



# ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

### బంగ్లా సార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం

### భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్

**ఢాకా, ఫిబ్రవరి 17:** బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో చైనా, జపాన్, యూఎస్ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక 'సిలిగురి కారిడార్'కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.


# బాలికపై అత్యాచారం

**హత్య చేసిన వ్యక్తికి ఉరిశిక్ష విధించాలి కళ్యాణ్ భరత్**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** అన్నమయ్య జిల్లా మదనపల్లె 8 ఏళ్ల బాలిక రిషిక ప్రియా దారుణ హత్యను YSR పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం తరపున తీవ్రంగా ఖండిస్తూన్నామని YSRCP రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు, ప్రభుత్వం ఆకుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు, గంజాయి మత్తులో ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన వ్యక్తికి కఠినమైన శిక్ష వేయాలి అని, మరో సారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా ఇలాంటి వారికి చట్టంలో కఠిన చర్యలు ఉండేలా సవరణలు తీసుకొని రావాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్ల రక్షణ కోసం తల తీసేసే చట్టాలు తీసుకోస్తాం అన్న నాయకులు ఈ రోజు ఏమయ్యారు అని ప్రశ్నించారు, గంజాయి, బెల్టుషాపులు అధికం అవటం వల్లనే రాష్టంలో మహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్నాయి అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపైన చర్యలు తీసుకోవాలి అన్నారు, భాదిత కుటుంబానికి మా ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు

# కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి-మేడిపల్లి:** తెలంగాణ ఉద్యమ సారథి తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కేక్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మేడిపల్లి మండలం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, అజిత్ రావు, మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, నల్ల గంగారెడ్డి, మేడిపల్లి గ్రామ, శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, రాజేశ్వర్ రెడ్డి, సామ్, లక్ష్మి రాజం, తోపారపు అర్జున్, భూమయ్య, రాజం, మల్లేష్, ఆర్మూరి హరీష్, మోతే సారీ, డబ్బా బాబు గౌడ్, తోపారపు నవీన్, నరేందర్, అన్సర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకి శిక్షణ

**తరగతులు ప్రారంభం**




**నేటి సాక్షి-మేడిపల్లి :** భీమారం మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని మన్నెగూడెం రైతు వేదికలో ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు నిర్వహించనున్నారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో భీమారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొననున్నారు. అందులో భాగంగా మంగళవారం రోజున మన్నెగూడెం లోని రైతు వేదిక లో ఈ శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులకు తమ బాధ్యతలు, గ్రామాభివృద్ధి పథకాలు, పంచాయతీ రాజ్ వ్యవస్థలో పాత్ర, ఆర్థిక నిర్వహణ, మహిళా సాధికారత, అంశాలపై అవగాహనా కల్పించనున్నారు. మొదటి రోజు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమంలో భీమారం ఎంపిడిఓ, ట్రైనర్స్, పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

# కనబడుటలేదు

**పోలీసులకు ఫిర్యాదు.....**



**నేటి సాక్షి నారాయణపేట ఇమామ్ సాబ్:** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామానికి చెందిన మంజుల గత ఐదు రోజుల నుండి కనబడుటలేదని మంజుల భర్త దేవర రాములు మరికల్లో స్థానిక విలేకరులతో మంగళవారం నాడు తెలిపారు. గత ఐదు రోజుల నుండి అత్తగారి గ్రామంతో పాటు బంధువుల గ్రామాలను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై మరికల్ పోలీసులకు విన్నవించినట్లు భర్త దేవరీ రాములు వివరించారు.

# కెసిఆర్ ప్రభుత్వ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు






- మరికల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యశీలో రోగులకు పండ్ల పంపిణీ...
- మరికల్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...
- బిఆర్ఎస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య....

**నేటి సాక్షి, నారాయణపేట,ఇమామ్ సాబ్ :** కెసిఆర్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య అన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో మరికల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పార్టీ అధినేత, జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కార్యకర్తల, నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ప్రస్తుత అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. త్వరలోనే రాబోయే మండల జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో స్థానాలను బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేయడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరికల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి సు రి టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం కేక్ కటింగ్ అనంతరం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పలహారాలను అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండలం మాజీ జెడ్పిటిసి సురేఖ, మరి మరికల్ మండలం సింగల్ విండో చైర్మన్ రాజేందర్ గౌడ్, మరికల్ పట్టణ అధ్యక్షుడు ఎస్ చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తిమ్మప్ప గౌడు ఆంజనేయులు గౌడు నర్సింలు, జగదీష్, కే నారాయణ కృష్ణయ్య అప్పంపల్లి కృష్ణారెడ్డి, యూత్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, పి నర్సింలు అనిమిరెడ్డి బాలకృష్ణ, మతినెనెట్ మాజీ పెద్ద చింతకుంట సర్పంచ్ శ్రీనివాస్, మాసన్న గౌడ్, హరీష్, మరికల్ వార్డు సభ్యులు శివకుమార్, రమేష్ దేవిడ్ ఘటన, విష్ణువర్ధన్ రెడ్డి, అనంత రెడ్డి బాలకృష్ణారెడ్డి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు




**నేటి సాక్షి చిలుకూరు :** ఈరోజు చిలుకూరు మండలం దూదియతండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లావూరి రమాదేవిశ్రీనివాస్ పాలక వర్గం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా. జరిగాయి.. లంబాడీల ఆరాధ్య దైవం, గోర్ జాతి దేవుడు అని అన్నారు.. ఈ జయంతిని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.... సేవాలాల్ మహారాజ్ చూపిన దారిలో నడవాలని.బంజారా జాతి ఆచార, అలవాట్లు, సంప్రదాయాలు, కట్టుబాట్లను ప్రతిఒక్కరు పాటించాలని..... మన జాతి పండుగలను విధిగా జరుపుకోవాలని సూచించారు. అలాగే సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉప సర్పంచ్ కొర్ర సురేష్, వార్డు సభ్యులు విజయరాంభాస్కర్, సౌజన్యబాలాజీ, రమణి, సాయికుమార్, ═జ పోలీసు కృష్ణ, మాజీ వీూజ కృష్ణ చైతన్య, మాజీ వార్డు మెంబర్ సత్యావతిబాలు, భీమ్లాల్, రాజు, బాలు, సక్రియా, లచ్చు, గుగులోతు శివ, సక్రాం, శ్రీకాంత్, నాగరాజు, యలబంద, శంకర్, హత్యా, బాబురావు, శ్రీను, చిన్నా, సంజీవ్ గ్రామ ప్రజలకు మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# అభయాంజనేయ స్వామి సన్నిధిలో మాఘ మాస పూజలు



**నేటి సాక్షి చిలుకూరు :** ఈరోజు చిలుకూరు మండల కేంద్రంలో మాఘమాసం చివరి రోజు సందర్భంగా ఫిబ్రవరి నెలలో,ది.17/02/2026 శుభ మంగళవారం అమావాస్య తిథి సందర్భంగా కాల్వొడ్డు, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు.. మధ్యాహ్నం భక్తులు కు అన్నదానం చేయించి. దాతలు ఖమ్మం వాస్తవ్యులు శ్రీ మామిడి పుల్లారెడ్డి,మాధవి దంపతులు, (MKR RICE MILL చిలుకూరు) శ్రీ చల్లా రంగయ్య వెంకటమ్మ దంపతులు, వారి కుమారుడు చల్లా అనిల్,. మరియు ధరావత్ నాగేశ్వరరావు జానుభాయి, దంపతులు, వారి కుమారుడు ధరావత్ శరత్ బాబు, స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేసినారు..... ఇట్టి కార్యక్రమం లో ఆలయ చైర్మన్ కొదారు వెంకటేశ్వర్లు, చలమయ్య శ్రీను, వీరభద్రం, చంద్రయ్య, రోజా భవానీ, లక్ష్మీ, లావణ్య,. మంగమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.... అన్నదానం చేయించిన దాతలు కు ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు శ్రీమాన్ చింపాపట్నం రజనీ కాంత్ ఆచార్య వారు అన్నదాతలకు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి స్వామి వారి దివ్య ఆశీస్సులతో అందజేశారు.....

# మెడికల్ విద్యార్థికి ఆర్థిక సాయం




**నేటి సాక్షి చిలుకూరు:** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెడికల్ విద్యార్థికి కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన శీలం సోమయ్య కుమారుడు శీలం శ్రీరామ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు అయితే శ్రీరామ్ కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో కళాశాల ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కోదాడలోని కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి ఆ విద్యార్థిని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. విద్యార్థి మెడిసిన్ చదువుకు అయ్యే మొత్తం ఫీజును చెల్లించేందుకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మంగళవారం బేతవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో విద్యార్థి శ్రీరాం మొదటి సంవత్సరం కళాశాల ఫీజుకు సంబంధించిన రూ.50 వేల చెక్కును కోదాడలోని ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జాస్తి సుబ్బారావు, బేతవోలు సర్పంచ్ నాగయ్య చేతులమీదుగా విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు, సర్పంచ్ నాగయ్య, ఇతర ప్రముఖులు మాట్లాడుతూ కత్రం శ్రీకాంత్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బేతవోలు ఉపసర్పంచ్ ఏడుకొండలు, ఇతర గ్రామ పెద్దలు, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ‘రేస్’ విద్యార్థుల ప్రభంజనం




- టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి

**నేటి సాక్షి : కోదాడ:** 99.56 పర్సంటైల్‌తో సత్తా చాటిన రేస్ విద్యార్థులు.. జాతీయస్థాయి టాపర్ ను అభినందించిన చైర్మన్ బాణాల వసంత రెడ్డి.. జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి,. ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (సెషన్-1) ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు. ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది మా సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ (NIT), ట్రిపుల్ ఐటీ (IIIT) వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో మరియు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేట గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

## ఘనంగా జరిపిన టిఆర్ఎస్ నాయకులు



**రంగారెడ్డి జిల్లా నేటి సాక్షి, సుధాకర్ గౌడ్:** చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ మాజీమంత్రి శ్రీ కేసీఆర్‌గారి జన్మదిన వేడుకలు కమ్మెట గ్రామంలో బీఆరెస్ కమ్మెట గ్రామ అధ్యక్షుడు ఏ.బాలక్రిష్ణ, సీనియర్ నాయకుడు బీ.సతీష్ గౌడ్, బీఆరెస్ యూత్ అధ్యక్షుడు బీ.విష్ణు గార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, కమ్మెట శివాలయం చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది, తర్వాత చేవెళ్ల లోని ప్రభుత్వ హాస్పిటల్‌లో పేద రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ.జంగయ్య,పీ.హన్మంత్ రెడ్డి, బీ.అంతయ్యగౌడ్, ఎమ్.మాధవ్ గౌడ్, బీ.అంజిరెడ్డి, సీహెచ్.వెంకటేషడీ. రాజు,ఆర్.వెంకటేష్, పీ.బుచ్చిరెడ్డి,కే.పాండురంగారెడ్డి, ఏ.దశరథ, జీ.సాయికుమార్, జీ.శ్రీకాంత్, కే.నర్సింలు, ఎం.నరెందర్ గౌడ్, ఏ.గోవర్ధన్, బీ.రాములు, ఏ.కార్తీక్, బీ.వెంకటేష్,ఏ.రామచంద్రయ్య,ఏ.శ్రీశైలం, డీ.నవీన్,కే.పాండు, పీ.దయాకర్ రెడ్డి, బీ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు



- వికారాబాద్ కోర్టు సంచలన తీర్పు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా.

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, వెల్లడిస్తూ, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కాగా, తిమ్మాపురం మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్ఐ అనిత క్రైమ్ నంబర్ 30/2024 కింద ఐపిసి సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు భాదితురాలు చేవెళ్ళ గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజాగా గుర్తించినారు టెక్నికల్, శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబు (అలియాస్ అవుసుపల్లి బాబు, 32 ఏళ్లు) అని గుర్తించి అరెస్ట్ చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిహెచ్. చంద్ర కిషోర్ (I అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, వికారాబాద్) నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ (హత్య) కింద జీవితకాల కారాగార శిక్ష రూ. 5,000/- జరిమానా, సెక్షన్ 201 ఐపీసీ (ఆధారాల చెరిపివేత) కింద 7 ఏళ్ల జైలు శిక్ష మరియు రూ. 2,000/- జరిమానా, అలాగే సెక్షన్ 404 ఐపీసీ (సొత్తు అపహరణ) కింద 3 ఏళ్ల జైలు శిక్ష రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ. అంజనేయులు, టి. శ్రీను, ఏ. నాగరాజు, బి. భీమ్ కుమార్ (అప్పటి వికారాబాద్ ఇన్‌స్పెక్టర్లు) ప్రస్తుత ఎస్.హెచ్.ఓ కె. రఘు కుమార్ గారిని జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి మెరాజ్ ఫిర్దౌస్ గారిని, సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్. నరేందర్ (ASI), జి. మాణిక్ ప్రభు మరియు లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ గారిని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# పెద్ద చింతకుంట ఎన్నికల రికౌంటింగ్ నిర్వహించాలి

- ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు



**నేటి సాక్షి, ఇమామ్ సాబ్:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో ఉన్న పెద్ద చింతకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఓట్ల లెక్కింపును మరోసారి నిర్వహించాలని మరికల్ మండలం సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మరికల్ మండలంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాల నర్సింలు 608 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుపతమ్మకు 605 ఓట్లు వచ్చినట్లు తెలిపారు. మూడు ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికీ, అధికారిక ప్రకటనలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మమ్మ మూడు ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ప్రకటించడం అన్యాయమని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు రాజేందర్ గౌడ్ తెలిపారు. అలాగే నారాయణపేట జిల్లా కలెక్టర్‌కు కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పెద్ద చింతకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఓట్లను రీకౌంటింగ్ చేయాలని అధికారులను పలుమార్లు కోరినా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఓట్ల రీకౌంటింగ్ నిర్వహించాలని, లేనిపక్షంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య, సురేఖ, మరికల్ టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురిటి చంద్రశేఖర్, మాస్ అన్న గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై శిక్షణ

## మరికల్ ఎంపీడీవో పృథ్విరాజ్ సూచనలు




**నేటి సాక్షి, నారాయణపేట, ఇమామ్ సాబ్:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో మంగళవారం రైతు వేదికలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 21, 2026 వరకు కొనసాగనుంది. మొత్తం 166 మంది వార్డు సభ్యుల్లో తొలి బ్యాచ్‌కు చెందిన 80 మందికి మొదటి రోజు శిక్షణ అందించారు.ఈ శిక్షణలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీ విధివిధానాలు, గ్రామాభివృద్ధి పనుల నిర్వహణ వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. అదే సమయంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇందిరా క్రాంతి పథకం, ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ తదితర విభాగాలకు సంబంధించిన అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలపై వివరాలు తెలియజేస్తున్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో పృథ్విరాజ్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలు





**నేటి సాక్షి, నారాయణపేట ఇమామ్ సాబ్:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. అదేవిధంగా స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ జెండా దిమ్మె వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో గంప రవి మృతి..



**నేటిసాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న సోదరుడు గంప రవి తన స్వగ్రామమైన ఖాసీంపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం గుండెపోటుతో అకాల మరణం చెందాడు.. గంప రవి ఉమ్మడి బెజ్జంకి మండలం లోని వాటర్ సంపు ఆపరేటర్ గా పని చేశాడు.. ఉమ్మడి బెజ్జంకి ,గన్నేరువరం మండలంలో సేవలందించాడు.. ఆయన మరణంతో వివిధ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు విచారణ వ్యక్తం చేశారు.. ఆయన మృతి పట్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి బుర్ర రాజ్ కోటి గౌడ్ మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం వ్యక్తం తెలియజేశారు..

TGTEL/25/A1737 | NETI SAKSHI

# వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియా అవుట్!

## వర్షం కారణంగా రద్దైన జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్

### సూపర్ 8కి అర్హత సాధించిన జింబాబ్వే



టీ20 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియాకు వర్షం పెద్ద దెబ్బ కొట్టింది. కంటిన్యూగా వర్షం పడుతున్నందున జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్ టాస్ లేకుండానే రద్దయింది. దీంతో జింబాబ్వేకు రెండు పాయింట్స్ లభించాయి. ఈ పాయింట్లతో ఆ జట్టు సూపర్ 8కి అర్హత సాధించింది. ఫలితంగా ఆస్ట్రేలియా ప్రపంచ కప్ 2026 నుంచి లీగ్ దశలోనే అవుట్ అయ్యింది. ౹20 ప్రపంచ కప్ 2009 తర్వాత ఆస్ట్రేలియా జట్టు లీగ్ దశలోనే టోర్నమెంట్ నుంచి వెళ్లిపోవడం ఇదే మొదటిసారి. జింబాబ్వే-ఐర్లాండ్ మ్యాచ్‌ను కీలకమైందిగా ఆస్ట్రేలియా భావించింది. కానీ వర్షం వారి ఆశలను అంచనాలు తలకిందులు చేసింది. పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. తెల్లవారుజాము నుంచి పల్లెకెలెలో కంటిన్యూగా వర్షం పడుతోంది. మ్యాచ్ సమయంలో కూడా కుండపోత వాన పడుతూ ఉంది. రెండున్నర గంటల పాటు వేచి ఉన్నా సరే పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో మ్యాచ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఐర్లాండ్‌తో మ్యాచ్ జరిగి జింబాబ్వే ఓడిపోయి ఉంటే, ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు చేరుకునే ఆశలు సజీవంగా ఉండేవి. ఈరోజు ఐర్లాండ్ విజయంపై కంగారూలు ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం వారి ఆశలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు జింబాబ్వే అద్భుతంగా రాణించింది. సికందర్ రజా నేతృత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను ఓడించి షాక్ ఇచ్చింది. దీంతో ప్రపంచ కప్‌లో అతిపెద్ద ఓటమిని ఆసిస్ ఎదుర్కొంది. జింబాబ్వే చేతిలో ఓడిపోయిన తర్వాత, సోమవారం కంగారూలు శ్రీలంక చేతిలో కూడా ఓడిపోయారు. ఇప్పుడు, ఆస్ట్రేలియా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకోవడం ఇదే తొలిసారి. 2024లో ప్రపంచ కప్ ఫార్మాట్ మార్చిన తర్వాత, జింబాబ్వే గ్రూప్ దశను దాటడం ఇదే తొలిసారి. అయితే, టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వే గ్రూప్ దశను దాటి ముందుకు సాగడం ఇది రెండోసారి మాత్రమే. 2022లో వారు చివరి 12 స్థానాలకు చేరుకున్నారు, కానీ ఫార్మాట్ మార్పు తర్వాత వారికి ఇదే తొలి సూపర్ 8. ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా ఒకే ఒక్క విజయం సాధించింది. జింబాబ్వే తమ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. ఐర్లాండ్ జింబాబ్వేపై ఏదో ఒక విధంగా గెలవాలని ఆస్ట్రేలియా ఆశించింది. ఆస్ట్రేలియా సూపర్ 8 ఆశలను సజీవంగా ఉంచుతుంది భావించింది. అయితే, మ్యాచ్ డ్రాగా ముగియడంతో, జింబాబ్వే మొత్తం పాయింట్లు ఐదుకి చేరుకున్నాయి. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో మిగిలిపోయింది. ఫలితంగా, ప్రపంచ కప్2026లో ఆస్ట్రేలియా గ్రూప్ దశలోనే ఇంటిబాటపట్టింది. గతంలో, 2009 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా గ్రూప్ దశ దాటి ముందుకు సాగలేకపోయింది. జింబాబ్వే తొలిసారిగా ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశకు చేరుకుంది. గతంలో, జింబాబ్వే ప్రపంచ కప్ 2022 లో సూపర్ 12 దశకు చేరుకుంది. ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశకు అర్హత సాధించిన ఏడో జట్టు జింబాబ్వే. ఇప్పటికే టీమిండియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్ సూపర్ 8 దశకు చేరుకున్నాయి. ఇప్పుడు, పాకిస్తాన్, యూఎస్ఏ ఫైనల్ స్థానం కోసం పోటీ పడుతున్నాయి. పాకిస్తాన్ తన చివరి లీగ్ మ్యాచ్‌లో ఓడిపోతే, అది కూడా టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది.

# శ్రీలంక చేతిలో చిత్తు చిత్తుగా ఓడిన ఆసీస్



శ్రీలంక అదరగొట్టింది. ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది. అదిరే ఆటతీరుతో దూసుకుపోతున్న లంక ఈ టోర్నీలో వరుసగా మూడో విజయం నమోదు చేసింది. సోమవారం పల్లెకెలె స్టేడియంలో ఆసీస్ నిర్దేశించిన 182 పరుగుల టార్గెట్‌ను 18 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. పాథుమ్ నిస్సంక (100లి పరుగులు, 52 బంతుల్లో) శతకంతో మెరిశాడు. కుశాల్ మెండిస్ (51 పరుగులు) రాణించాడు. ఆసీస్ బౌలర్లలో మార్కస్ స్టాయినిస్ రెండు వికెట్లు పడగొట్టాడు. 182 భారీ ఛేదనలో లంకకు రెండో ఓవర్ లోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ కుశాల్ పెరీర (1)ను స్టాయినిస్ ఔట్ చేశాడు. అయితే ఆ ఆనందం ఆసీస్ కు ఎంతోసేపు నిలవలేదు. వన్ డౌన్ లో వచ్చిన మెండిస్ తో కలిసి నిస్సంక రెచ్చిపోయాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును ఈ ఇద్దరు పరుగులు పెట్టించారు. ఈ క్రమంలోనే ఇద్దరూ హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు. అయితే అర్థ శతకం తర్వాత మెండిస్ 12.2 ఓవర్ వద్ద స్టాయినిస్ బౌలింగ్ లో ఔటయ్యాడు. దీంతో రెండో వికెట్ కు 97 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. అప్పటికి లంక స్కోరు 105 పరుగులు. ఆ తర్వాత జోరును నిస్సంక కొనసాగించాడు. స్టేడియంలో అన్ని వైపులా షాట్లు బాదుతూ రన్ రేట్ పదికి తగ్గకుండా చూసుకున్నాడు. నిస్సంక విజృంభనతో చాలాసేపు ముందే ఆసీస్ ఓటమి ఖరారైపోయింది. ఇదే జోరులో నిస్సంక శతకం పూర్తి చేశాడు. అతడికి తోడు మరోవైపు పవన్ రత్నాయకే (28 పరుగులు, 15 బంతుల్లో) కూడా మెరుపులు మెరిపించడంతో లంక పని ఈజీ అయిపోయింది. ఈ టోర్నీలో నిస్సంకదే తొలి సెంచరీ కావడం విశేషం. అలాగే టీ20 వరల్డ్ కప్ హిస్టరీలో ఆస్ట్రేలియాపై సెంచరీ సాధించిన తొలి క్రికెటర్ గా చరిత్ర సృష్టించాడు. 2007 నుంచి పొట్టి కప్పు టోర్నీల్లో ఏ బ్యాటర్ కూడా ఇప్పటిదాకా ఆసీస్‌పై సెంచరీ నమోదు చేయలేదు. 2014లో పాక్ బ్యాటర్ ఉమర్ అక్మల్ బాదిన 94 పరుగులే ఈ మ్యాచ్‌కు ముందు దాకా అత్యధికం. 2024లో టీమ్ఇండియా స్టార్ రోహిత్ శర్మ (92 పరుగులు) రెండో అత్యధికం. తాజా మ్యాచ్ లో శతకంతో నిస్సంక సరికొత్త చరిత్ర సృష్టించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆసీస్ 20 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (54 పరుగులు), ట్రావిస్ హెడ్ (56 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. జోష్ ఇంగ్లిష్ (27 పరుగులు), గ్లెన్ మ్యాక్స్ వెల్ (22 పరుగులు) ఆకట్టుకోలేకపోయారు. గ్రీన్ (3), టిమ్ డేవిడ్ (6), స్టాయినిస్ (4), కొనొలి (3) విఫలమయ్యారు. అయితే ఆసీస్ కు దగ్గిన ఆరంభానికి ఇది చాలా తక్కువ స్కోరు! చివరి 10 ఓవర్లలో లంక బౌలర్లు విజృంభించి ఆసీస్ ను కట్టడి చేశారు. ఇక శ్రీలంక బౌలర్లలో డాసున్ షనక 3, దుష్మంత చమీర 2, మహీష్ తీక్షణ, దునిత్ వెల్లలగే, కమిందు మెండిస్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.



# స్మృతి మంధానకు మరో అవార్డు

టీమ్ఇండియా మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. 2025 ఏడాదికి గానూ ప్రతిష్టాత్మక బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి సొంతం చేసుకున్నారు. గతేడాది (2025) టీమ్ఇండియా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ను రెండోసారి ఒమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలబెట్టినందుకు ఆమెకు ఈ అవార్డు దక్కింది. 2025లో జరిగిన ఐసీసీ ఒమెన్ వరల్డ్‌కప్‌లో టీమ్ఇండియాకు స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ టోర్నీలో 434 పరుగులు సాధించి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు వరుసగా రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని అందించారు. దీంతో తన నాయకత్వ పటిమను మరోసారి నిరూపించుకున్నారు. అయితే తీవ్రమైన పోటీని ఎదుర్కొని 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును స్మృతి మంధాన దక్కించుకున్నారు. టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ సంచలనం దివ్యా దేశ్‌ముఖ్, షూటర్ సురుచి సింగ్, అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే ఆఖరికి 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు స్మృతి మంధానాకే వరించింది. అయితే తనకు వచ్చిన అవార్డుపై మహిళా క్రికెటర్ స్మృతి మంధాన స్పందించింది. తనకు 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇచ్చినందుకు బీబీసీకి ధన్యవాదాలు తెలిపింది. 2025 మహిళా క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన సంవత్సరమని పేర్కొంది. ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవడంలో తన వంతు సహకారం అందించినందుకు చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేసింది. బీబీసీ 'ఇండియన్ స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డుల విజేతలను ప్రకటించింది. టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్, పారాలిపింక్ స్టార్ దీపా మాలిక్, లాంగ్ జంప్ ఐకాన్ అంజు బాబీ జార్జ్‌లతో కూడిన గ్రాండ్ జ్యూరీ ఈ అవార్డు విజేతలను ఎంపిక చేసింది. చెస్ గ్రాండ్ మాస్టర్ దివ్యా దేశ్‌ముఖ్ 2025 సంవత్సరానికి గానూ బీబీసీ 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును దక్కించుకున్నారు. 2024 పారిస్ పారాలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో దేశానికి రెండు కాంస్య పతకాలు అందించిన ప్రీతి పాల్ 'పారా స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైంది. షూటర్ అంజలి భగవత్ బీబీసీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును సాధించింది.

# చేతికి కట్టు కట్టుకొని షమీ 8 వికెట్లు!



టీమిండియా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ పట్టు వీడటం లేదు. టీమిండియా మేనేజ్‌మెంట్ పట్టించుకోకున్నా.. గాయాలు వేధిస్తున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలగించినా ఈ బెంగాల్ పేసర్ వెనుకడుగు వేయడం లేదు. మెరుగైన ప్రదర్శన కనబరుస్తూ సెలెక్టర్లు, టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ప్రశ్నలు సంధిస్తున్నాడు. తనలో ఇంకా ఆడే సత్తా ఉందని ఆటతోనే బదులిస్తున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ రంజీ ట్రోఫీ 2025-26లో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. 8 వికెట్లతో సత్తా చాటాడు. చేతికి గాయమైనా.. కట్టు కట్టుకొని మరి ఈ మ్యాచ్ బరిలోకి దిగాడు. కోల్‌కతాలోని కల్యాణి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో షమీ కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. 22.1 ఓవర్లు బౌలింగ్ చేసిన 35 ఏళ్ల షమీ 90 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లు తీసాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో షమీ 8 వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ఇప్పటి వరకు 97 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షమీకి 7/79 అత్యుత్తమ రికార్డ్. 2012-13 రంజీ ట్రోఫీలో ఈ ఫీట్ సాధించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 ప్లస్ వికెట్లు తీయడం కూడా ఇదే రెండోసారి. మహమ్మద్ షమీ అద్భుత ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల ఆధిక్యాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగాల్ 328 పరుగులకు ఆలౌటైంది. అనంతరం జమ్మూ కశ్మీర్ 302 పరుగులకు కుప్పకూలింది. షమీ ఒక్కడే 8 వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అయితే బెంగాల్ రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా 99 పరుగులకే ఆలౌటైంది. దాంతో జమ్మూ కశ్మీర్ ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం నమోదైంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూ కశ్మీర్ 43/2తో నిలిచింది. ఆఖరి రోజు ఆటలో షమీ చెలరేగితేనే బెంగాల్ గెలవనుంది. దేశవాళీ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన షమీ.. ఈ సీజన్‌లో 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడు. అయినా సెలెక్టర్లు అతన్ని పట్టించుకోలేదు. 7 రంజీ మ్యాచ్‌ల్లో 36 వికెట్లు తీసిన షమీ.. విజయ్ హజారే ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 15, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు పడగొట్టాడు. ఫిట్‌నెస్ సమస్యలతో భారత జట్టుకు దూరమైన షమీ.. మళ్లీ రీఎంట్రీ ఇవ్వలేదు. అతను చివరి సారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నీలో ఆడాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ తర్వాత ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. ఎక్కువగా క్రికెట్ ఆడకపోవడం వల్లే షమీని జట్టుకు ఎంపిక చేయడం లేదని అగార్కర్ అప్పట్లో వెల్లడించాడు. కానీ 21 మ్యాచ్‌ల్లో 67 వికెట్లు తీసాడని, ఇప్పటికైనా జట్టులోకి తీసుకోవాలని నెటిజన్లు సూచిస్తున్నారు.

# ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషమం..

పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ లెజెండ్ ఇమ్రాన్ ఖాన్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం కదిలి వచ్చింది. జైలులో ఉన్న ఆయనకు సరైన వైద్య చికిత్స అందించాలని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ దిగ్గజాలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు క్రికెట్ దిగ్గజాలంతా కలిసి ఓ ఉమ్మడి లేఖను విడుదల చేశారు. ముఖ్యంగా జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ చూపు కోల్పోయారనే వార్తలు క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇమ్రాన్ ఖాన్‌కు సరైన వైద్య చికిత్స అందచేయాలని విజ్ఞప్తి చేసిన దిగ్గజ క్రికెటర్లలో భారత దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్ కూడా ఉన్నారు. పాకిస్థాన్‌తో సరిహద్దు సమస్యలు ఉన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. దిగ్గజ క్రికెటర్లు క్రీడా స్ఫూర్తి కనబర్చారు. 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్, లెజెండరీ ఓపెనర్ గవాస్కర్ ఇద్దరూ ఇమ్రాన్ ఖాన్ హక్కులను కాపాడాలని పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి 17న విడుదల చేసిన ఈ అధికారిక లేఖలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాజీ కెప్టెన్లు సంతకాలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ చూపు దెబ్బతింటున్న నేపథ్యంలో.. 'ఆయన కోరుకున్న నిపుణులైన వైద్యులతో తక్షణమే మెరుగైన చికిత్స అందించాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గౌరవప్రదమైన నిర్బంధ పరిస్థితులు కల్పించాలి. ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతించాలి. ఎలాంటి అడ్డంకులు లేకుండా పారదర్శకమైన చట్టపరమైన సహాయం పొందే అవకాశం కల్పించాలి.'అని మాజీ క్రికెటర్లు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మైదానంలో స్టంప్స్ తీసేయగానే తమ పోటీ ముగుస్తుందని, కానీ గౌరవం శాశ్వతంగా నిలుస్తుందని మైఖేల్ అథర్టన్, అలాన్ బోర్డర్, స్టీవ్ వా వంటి దిగ్గజాలు ఈ లేఖలో పేర్కొన్నారు. 1992లో పాకిస్థాన్‌కు ప్రపంచకప్ అందించిన ఇమ్రాన్ ఖాన్, క్రికెట్‌కే కాకుండా దేశ ప్రధానిగా కూడా సేవలందించారని వారు గుర్తు చేశారు. ఈ చారిత్రాత్మక లేఖపై సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, మైఖేల్ అథర్టన్, అలాన్ బోర్డర్, గ్రెగ్ చాపెల్, ఇయాన్ చాపెల్, క్లైవ్ లాయిడ్, స్టీవ్ వా, నాస్సర్ హుస్సేన్, డేవిడ్ గోవర్, జాన్ రైట్ సహా పలువురు ప్రముఖులు సంతకాలు చేశారు. రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో రాసిన ఈ లేఖ అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనున్న వైద్య బోర్డు నివేదిక కోసం ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.





# సెలెక్టివ్‌గా సినిమాలు

'ఇది సుహాస్‌తో నా రెండో సినిమా. కెరీర్‌లో నా మూడో సినిమా. ఇంతకు ముందు చేసిన సినిమాలో ఇంటెన్స్ క్యారెక్టర్ చేశాను. ఇందులో లైటర్ వెయిన్‌లో సాగే ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. ఎంజాయ్‌చేస్తూ ఈ పాత్ర చేశా. వినోదంతోపాటు ఇందులో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా బావుంటుంది' అని శివాని నగరం అన్నారు. సుహాస్‌కి జోడీగా ఆమె నటించిన చిత్రం 'హే బలవంత్'. 'హే భగవాన్' అనే టైటిల్‌తో రూపొందిన ఈ సినిమాను కొన్ని కారణాల దృష్ట్యా 'హే బలవంత్'గా మార్చారు. గోపీ అచ్చర దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి నిర్మాత. బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ నెల 20న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో శివాని నగరం విలేకరులతో ముచ్చటించింది. 'వినగానే నచ్చిన కథ ఇది. వినోదంతోపాటు కలర్‌ఫుల్ విజువల్స్, మంచి మ్యూజిక్ కూడా ఇందులో ఉంది. నా పాత్ర, సుహాస్ పాత్ర, నరేష్, వెన్నెల కిశోర్ ఇలా అన్ని పాత్రలూ మిమ్మల్ని నవ్విస్తాయి. సుహాస్ మంచి నటుడు, ఫ్రెండ్లీ కూడా. ఇందులో మా కాంబినేషన్ సీన్స్‌ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. తెలుగు మాత్రమే కాక, ఇతర భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయని, సెలక్టీవ్‌గా సినిమాలు చేస్తున్నాననీ, తమిళంలో రెండు సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయని, తెలుగులో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని శివాని నగరం తెలిపారు.

# సేయాన్‌తో వస్తున్న శివకార్తికేయన్

కోలీవుడ్ సెన్సేషనల్ స్టార్ శివకార్తికేయన్ తన 26వ సినిమా అప్‌డేట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. గతేడాది 'అమరన్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న శివకార్తికేయన్- కమల్ హాసన్ కాంబో, ఇప్పుడు 'సేయోన్' అనే పవర్‌ఫుల్ ప్రాజెక్ట్‌తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి 16న ఈ చిత్ర టైటిల్‌తో ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. ఫస్ట్ గ్లింప్స్‌లో శివకార్తికేయన్ సాంప్రదాయ ధోతీ, విభూతి మరియు రుద్రాక్షలతో కనిపిస్తూనే, చేతిలో కాగడా పట్టుకుని ఊగిపోతున్నట్లు కనిపిస్తున్నాడు. శివకార్తికేయన్ పాత్ర చూస్తుంటే.. ఈ సినిమా తమిళ దేవుడు మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) అంశతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. 'సేయోన్' అంటే రాజు అని అర్థం. మురుగన్‌ని తమిళంలో 'సేయోన్' అని కూడా పిలుస్తారు. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' పై ఆర్. మహేంద్రన్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అమరన్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరు కలిసి చేస్తున్న రెండో సినిమా కావడంతో ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మొదటి చిత్రం 'తాయ్ కిళవి' విడుదలకు ముందే శివకార్తికేయన్ ఆయన ప్రతిభను గుర్తించి ఈ భారీ అవకాశం ఇచ్చినట్లు సమాచారం.



# స్టార్‌గా ఎదగడం మామూలు విషయం కాదు



సినిమా ఇండస్ట్రీలో బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్‌గా ఎదగడం అంటే చిన్న విషయం కాదు. అందులోను ముఖ్యంగా హీరోయిన్లకు.. ఎంత అందంగా ఉన్నప్పటికి స్టార్‌డమ్ సంపాదించుకోవాలి అంటే తిప్పలు పడాల్సిందే. కొంత మందికి అదృష్టం బాగుండి అవకాశాలు వస్తాయి అందులో మృణాల్ ఠాకూర్ ఒకరు. తన అందం, అభినయంతో సౌత్ నార్త్ ప్రేక్షకులను మాయ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ, ప్రస్తుతం ఆమె నటించిన లేటెస్ట్ మూవీ 'దో దీవానే షెహర్ మే' విడుదల సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ తన కెరీర్ తొలినాళ్లలో పడ్డ కష్టాలను పంచుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి పాత్రల కోసం దర్శకుల వెంట పడటంలో ఏమాత్రం తప్పు లేదని మృణాల్ స్పష్టం చేశారు.. 'మనం ఒక పాత్ర కోసం ఎంత ఆకలితో ఉన్నామో తెలిస్తేనే దర్శకుల ఆలోచనా విధానం మారుతుంది' అని ఆమె అభిప్రాయపడ్డారు. తన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' అవకాశం కూడా అలానే వచ్చిందని ఆమె వెల్లడించారు. దర్శకుడు రవి ఉద్యావర్ తెరకెక్కించిన 'మామ్' సినిమా చూసి ఫిదా అయిపోయిన మృణాల్, నేరుగా ఆయన్ని కలిసి.. 'సర్, మనం సినిమా ఎప్పుడు చేస్తున్నాం?' అని అడిగేశారట. ఆమెలోని ఆ ధైర్యమే నేడు ఈ భారీ ప్రాజెక్టులో అవకాశం తెచ్చిపెట్టింది. గతాన్ని గుర్తుచేసుకుంటూ.. 'మొదట్లో నాకు పని ఎలా అడగాలో కూడా తెలియదు. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్య ధర్ గారినే నేను మొదటిసారి అవకాశం అడిగాను. ఒక అవుట్‌సైడర్‌గా నా ముఖం వాళ్లకు కనిపించేలా చేసుకోవడానికి 'సర్, నేను ఇక్కడే ఉన్నాను.. నన్ను ఒకసారి కాస్ట్ చేయండి' అని బతిమిలాడేదాన్ని' అంటూ మృణాల్ ఎమోషనల్ అయ్యారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి ఆమె నటించిన ఈ రొమాంటిక్ డ్రామా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది. అరేంజ్డ్ మ్యారేజ్ నేపథ్యంలో సాగే ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మృణాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్



భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడం విశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్రబృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దురంధర్-2 మూవీకి ఆటకం

ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'ధురంధర్ 2' చిక్కుల్లో పడింది. ఈ సినిమా నిర్మాణ సంస్థ ముంబయిలో షూటింగ్ చేసుకోవడానికి వీల్లేదని దీనిపై బ్యాన్ విధించాలని బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ బ్యాన్ ప్రభావం షూటింగ్‌పై పడనుంది. ముంబయిలో చిత్రీకరణకు అనుమతి ఇవ్వాలని నిర్మాణ సంస్థ అప్లై చేసుకోగా.. దానికి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా దీనిపై శాశ్వతంగా బ్యాన్ విధించాలని ప్రభుత్వాన్ని కోరింది. గతంలో షూటింగ్ నిర్వహించిన సమయంలో టీమ్ నిబంధనలను ఉల్లంఘించిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేషన్ వెల్లడించింది. ముంబయిలోని పలు వీధుల్లో ఇటీవల దీని షూటింగ్ జరిగిందని ఆ సమయంలో క్రాకర్లు, మండే పదార్థాలు ఉపయోగించారని అది షరతులను ఉల్లంఘించినట్లేనని అధికారులు పేర్కొన్నారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'ధురంధర్:ది రివెంజ్' రానుంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 9666052221

# మంత్రి వివేక్ పై

**దాడిని కండిస్తున్నాం**

**మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాదిగ హక్కుల దండోరా కదారి**



**నేటి సాక్షి మంచిర్యాల జిల్లా:** మంత్రి వివేక్ కాన్వాయపై బి ఆర్ ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తున్నాం మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కడారి రమేష్ మాదిగ మాట్లాడుతూ. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఎక్స్ -అఫిషియో ఓటును వినియోగించడానికి వెళ్తున్న రాష్ట్ర మంత్రి చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకట స్వామి ప్రయాణిస్తున్న కాన్వాయ్ మీద బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం సరికాదని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ హక్కుల దండోరా మంచిర్యాల జిల్లా కమిటి తరపున కండిస్తునాం దాడులు సరైన సంస్కృతి కాదని, దాడులు చేసిన వ్యక్తులతో పాటు అందుకు ప్రోత్సహించిన వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్చలు తీసుకోవాలని కోరుతున్నాం.. దాడులు, దౌర్జన్యాలను తెలంగాణ గడ్డ సహించరాని రాజకీయ శ్రేణులు గమనించాలన్నారు

# కారణజన్ముడు కేసీఆర్

**సింహాచలం జగన్**

**ఎండపల్లిలో ఘనంగా తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు**





**నేటి సాక్షి, ఎండపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను పార్టీ శ్రేణులతో కలిసి కోసి మిఠాయి, పండ్లు పంపిణీ చేసి తమ నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సింహాచలం జగన్ మాట్లాడుతూ.. "తెలంగాణ కోసం నిరంతరం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు కేసీఆర్ అని ఆయన త్యాగాలు, దీక్ష, పట్టుదల వల్లే తెలంగాణ ప్రజల కల సహకారమైందన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన దూరదృష్టి నాయకుడు కేసీఆర్" అని కొనియాడారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, మిషన్ భగీరథ వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ సరఫరా రంగాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని రానుంది బీఆర్ఎస్ సర్కారే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. "కేసీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేస్తూ పార్టీ బలోపేతంకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ వేడుకల్లో మారం జలంధర్ రెడ్డి, శానబండ సర్పంచ్ గాధం భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిదం నారాయణ, యువ న్యాయవాది రామడుగు రాజేష్, ఉద్యమకారుడు పడిదం వెంకటేష్, నాయకులు గంధం లక్ష్మీనారాయణ, కోడి గంగయ్య, ముక్తి చందు, తనుగుల జగతి, ఉప్పు రాజయ్య, గంధం రవి, చింతల తిరుపతి, రాజేశం, శేరే సత్తయ్య, ఇప్పల రాజ్ కుమార్, దేవి మహేష్, శ్రీనివాస్, శేఖర్, రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో రాజ్యసభ ఎంపీ

- టాలీవుడ్ సినీ రచయిత విజయేంద్రప్రసాద్ ప్రత్యేక పూజలు
- రోజురోజుకు పెరుగుతున్న వివిఐపీల తాకిడి



**నేటి సాక్షి శంకర్‌పల్లి సుధాకర్ గౌడ్:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర దివ్య క్షేత్రంలో మంగళవారం రాజ్యసభ ఎంపీ, టాలీవుడ్ సినీ రచయిత, డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఎంపీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పురాతన శివలింగాన్ని దర్శించుకోవడం ఎంతో ప్రశాంతంగా ఉందని, బ్రహ్మసూత్ర మరకత లింగం కలిగిన ఆలయాలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పారు. దేశంలో రెండే బ్రహ్మసూత్రం కలిగిన మరకత లింగాలు ఉన్నాయని, ఒకటి తమిళనాడు రాష్ట్రంలో, మరొకటి తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని చందిప్పలోనే ఉందని చెప్పారు. రోజురోజుకు మరకత శివాలయానికి వివిఐపీల తాకిడి బాగా పెరుగుతుందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఉన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నేటి సాక్షి, మంచిర్యాల జిల్లా:** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈ ఆర్ ఓలు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కోట్‌పల్లి కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు.

- కోటిపల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోట్ పల్లి మండల్ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుందరి అనిల్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణలో మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టాలని కోరుకుంటూ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చెర్మన్ రాంచేంద్రారెడ్డి. మాజీ ఏఎంసి చెర్మన్ మహేందర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు సర్పంచులు హుసేన్. రవి సదత్ పటేల్ ఉప సర్పంచు మైబూబ్ యేసు బీసీ అధ్యక్షులు గొడ్డలి మల్లయ్య మాజీ సర్పంచ్ కృష్ణ వెంకటేష్ పెంటరెడ్డి ఎస్ టీ అధ్యక్షులు బాబు నాయక్ సీనియర్ నాయకలు అమర్నాథ్ పంతులు అరుణ్ సంతు కోట్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గ్రామ ల అధ్యక్షులు ప్రభాకర్ ఆనందం మైనోదోన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు






**నేటి సాక్షి,తిరుమలాయపాలెం, రుద్రరాజు :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న మరియు కొండబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్ కొండపాల వెంకటేశ్వర్లు కొమ్ము వీరబాబు గొలుసు ఉపేందర్ మద్దినేని లింగయ్య మద్దినేని వెంకటయ్య చలపతిరావు కొలిచలం శ్రీనివాసరావు ఆలేటి రమేష్ విశ్వం కొమ్ముకోటయ్య చుంచు వెంకటేశ్వర్లు పోలే పొంగు బక్కయ్య నేలమర్రి బాబు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పోడు, అసైన్డ్ భూముల రైతులు కూడా యూరియా పొందవచ్చు

- జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్

**నేటి సాక్షి, మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ బుకింగ్ విధానం ద్వారా పంట సాగు చేసే ప్రతి రైతు ముందుగా యూరియా బుక్ చేసుకుని, కేటాయించిన కేంద్రాల్లో ఎరువులు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తెలిపారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. పోడు భూములు, అసైన్డ్ లాండ్స్ వంటి సాగులో ఉన్న భూముల రైతులు కూడా యూరియా పొందవచ్చని తెలిపారు. సంబంధిత 13బి, 1బి పత్రాల జిరాక్స్ ప్రతులతో పాటు, భూమి పత్రాలు లేని రైతులు గ్రామ పరిపాలన అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు




సైదా నాయక్, వ్యవసాయ అధికారి రుషేంద్రమణి, వ్యవసాయ శాఖ అధికారులు, సీఈవో వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆత్మీయ అనుబంధం







**నేటి సాక్షి తిరుమలయపాలెం, మెట్టురుద్రరాజు :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అబ్రపడేలా అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించి ఎందరో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రైతులకు నీటి కష్టాలు లేకుండా చేసి తెలంగాణలో సిరుల పంటలు పండుతున్నాయి అంటే కేసీఆర్ వల్లనే అని రాష్ట్ర రైతులు ప్రజలు ఇప్పటికి వారి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు తెలంగాణ రాష్ట్ర ఆరాధ్య దైవంగా భావించే కెసిఆర్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో బచ్చోడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 28 మంది రక్తదానం చేశారు. రక్తదానాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని వారి ఆకర్షించారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి భావితరాలకు అందించాలని వారు కోరారు. రక్తదానాన్ని అందించినవారు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, గ్రామ అధ్యక్షులు జక్కుల యాదగిరి, సీనియర్ నాయకులు అనపర్తి కొండలు, వార్డు నెంబర్ గుజ్జ రామకృష్ణ, సందు రాజు, రాజారం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి ధరావత్ శంకర్, మాజీ సర్పంచ్ మంచనాయక్ శ్రీకాంత్, లింగయ్య, అంగరేకులు రమణ, లింగరాజు, ఉదయ్, సుధీర్, గంధం నాగరాజు, రాజారాం వెంకట్ రెడ్డి, గూగులోత్ రవి,జూపెడ సందీప్, తదితరులు అందించారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అధిష్టానం పిలుపు

- ఢిల్లీకి రావాలని ఏఐసిసి కార్యదర్శి వేణుగోపాల్ ఫోన్

**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ పూరెళ్ల బాపు:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి ఢిల్లీ రావాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చారు. జగిత్యాలలో జరుగుతున్న తాజా పరిణామాలపై చర్చించేందుకు జీవన్ రెడ్డిని వెంటనే ఢిల్లీకి రావాలని ఏఐసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ మంగళవారం జీవన్ రెడ్డికి ఫోన్ చేయడంతో ఆయన జగిత్యాల నుండి హుటాహుటిన హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అక్కనుండి జీవన్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. జగిత్యాలలో బీఆర్ ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచినా సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటినుండి ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు, జీవన్ రెడ్డికి పార్టీలో, మున్సిపల్ కౌన్సిలర్ టికెట్ల విషయంలో తీరని అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే పై మండిపడుతూ వస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా బీ ఆర్ ఎస్ కార్యకర్తలకే ఎమ్మెల్యే కాంగ్రెస్ టికెట్లు ఇప్పించుకున్నారని జీవన్‌రెడ్డి వర్గీయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడారు. జగిత్యాల మున్సిపల్ లో 50 వార్డులుండగా జీవన్ రెడ్డి కి కేవలం 15 స్థానాలు కేటాయించి, ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి 35 సీట్లు ఇవ్వడం పట్ల జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంపై విమర్శలు గుప్పించారు.

జీవన్ రెడ్డి 9 మంది కాంగ్రెస్ నుండి మరో 9 మంది స్వతంత్రులను కౌన్సిలర్లుగా తన అనుచరులను కష్టపడి గెలిపించుకున్న చైర్మన్ పదవి ఎమ్మెల్యే వర్గానికి ఇవ్వడంతో ఎమ్మెల్యే తో నాకు పార్టీలో ముప్పు తప్పదని, నాకు పార్టీలో 40 ఏళ్లకు పైగా పని చేస్తున్న ఎమ్మెల్యే చేరికతో నా కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇంకా ఎన్నేళ్లు భరిస్తూ ఉండాలని మరోసారి అధిష్టానంపై జీవన్ రెడ్డి రెండు రోజుల క్రితం ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అధిష్టానం తాజా పరిస్థితులపై చర్చించేందుకు ఢిల్లీకి రావాలని పిలుపురావడంతో తాడో.. పేడో తెల్చుకునేందుకు జీవన్ రెడ్డి సిద్ధమై ఢిల్లీకి వెళ్లడంతో పార్టీ వర్గాల్లో ఆసక్తిని రెకత్తిస్తోంది.



# ఎమ్మార్వో సార్.. మీరేంది గిట్లున్నరు!?

## కల్లూరులో ఇసుక దోపిడీపై గ్రామస్థుల గళం

**నేటి సాక్షి కోరుట్ల :**"మా వాగు నాశనమవుతోంది.. మా పొలాలు క్షీణిస్తున్నాయి.. ఫోన్ చేసినా స్పందన లేదు. ఎమ్మార్వో సార్.. మీరేంది గిట్లున్నరు!?" అంటూ కోరుట్ల మండలం కల్లూరు గ్రామస్థులు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదనను వెళ్లగక్కారు. గ్రామంలో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రస్తుత ఎమ్మార్వో కృష్ణ చైతన్య నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 'కల్లూరు ప్రసాద్' అనే వ్యక్తి పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

### నిర్లక్ష్యంపై నిప్పులు.. సామాజిక బాధ్యత ఏదీ?

కల్లూరు వాగులో భారీ బొందలు పడుతున్నా, ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. బాధితులు పలుమార్లు ఎమ్మార్వోకు ఫోన్ చేసినా కనీసం లిఫ్ట్ చేయడం లేదని, కాల్ బ్యాక్ చేసే కనీస బాధ్యత కూడా మర్చిపోయారని మండిపడుతున్నారు. మట్టి, ఇసుక మాఫియా వల్ల వాగు పరీవాహక ప్రాంతం దెబ్బతిని వ్యవసాయం కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత అధికారుల 'బంగారు' పాలన గుర్తుచేసుకుంటూ.. ప్రస్తుత పరిస్థితులతో విసిగిపోయిన జనం, గతంలో పనిచేసిన అధికారుల అంకితభావాన్ని గుర్తు చేసుకుంటున్నారు: రాజా గౌడ్ (మాజీ ఎమ్మార్వో): 2011-12 కాలంలో రాత్రిపూట కూడా వాగులోకి వచ్చి ఇసుక ట్రాక్టర్లను పట్టుకునేవారని, తాగునీటి బావి కలుషితమైతే స్వయంగా వచ్చి శుభ్రం చేయించారని గ్రామస్థులు కొనియాడారు. నక్క శ్రీనివాస్ ప్రస్తుత మెట్‌పల్లి ఆర్డీవో మోడల్ స్కూల్ భూమి సర్వే కోసం మధ్యాహ్న భోజనానికి కూడా వెళ్లకుండా, అక్కడే తిని పని పూర్తి చేసిన ఆయన నిజాయితీని గుర్తు చేసుకున్నారు. పోలీస్ అధికారులు సీఐ విజయ రామారావు, ఎస్సై సురేష్ వంటి వారు గ్రామ దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ద్వారా ప్రజల మనసు గెలుచుకున్నారని తెలిపారు.

### పనిచేసే అధికారి కావాలి!

"మా కోరుట్ల మండలానికి పనిచేసే ఎమ్మార్వో కావాలి.. నిర్లక్ష్యంగా ఉండేవారు కాదు" అంటూ గ్రామస్థులు తెగేసి చెబుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ పోస్ట్ ద్వారా ఉన్నతాధికారులు స్పందించి, ఇసుక దోపిడీని అరికట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరుతున్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్‌కి సన్మానం

## మేడిపల్లి మండల నాయకులు



**నేటి సాక్షి-మేడిపల్లి** రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన తురగ సౌజన్య - శ్రీధర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాధం వినోద్ యాదవ్, మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్, మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ధోనిపాల శంకర్ రాయికల్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు దొబ్బల వేణు తదితరులు సన్మానించడం జరిగింది.

# చిట్ ఫండ్స్ సంస్థలపై

## ఫిర్యాదుల స్వీకరణ

### ఆదిలాబాద్ సహాయ చిట్స్ రిజిస్టార్ సోగాల చంద్రశేఖర్



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ తో పాటు అచల, భవితశ్రీ, అక్షర, శుభనందిని చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలలో చిట్టీ వేసి డబ్బులు తిరిగి పొందని ఖాతాదారులు తమకు రావలసిన డబ్బులు పొందుటకు గాను తమ వద్ద గల రసీదులు, తగిన ఆధారాలతో 7 రోజులలోగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సహాయ చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని ఆదిలాబాద్ సహాయ చిట్స్ రిజిస్టార్ సోగాల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పీస్ కమిటీ సమావేశం





**నేటిసాక్షి తిరుమలాయపాలెం మెట్టు రుద్రరాజు:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ (శాంతి కమిటీ) సమావేశం ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై జగదీష్ మాట్లాడుతూ రంజాన్ మాస ప్రారంభం సందర్భంగా పండుగ ప్రశాంతంగా శాంతియుతంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ఇరు వర్గాల పెద్దలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై రామలింగారెడ్డి పోలీస్ సిబ్బంది ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## దుప్పట్లు పంపిణీ కార్యక్రమం



**నేటి సాక్షి తిరుమలాయపాలెం మెట్టు రుద్రరాజు:** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో మదర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వృద్ధులకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మదర్ సేవా ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ నిరుపేద వృద్ధులకు పేద ప్రజలకు నిరంతరం సేవలు చేయడమే ఈ మదర్ సేవా ట్రస్ట్ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మదర్ సేవ ట్రస్ట్ అధ్యక్షులు గండమల్ల యేసయ్య గ్రామపంచాయతీ సర్పంచ్ ఆర్ఎంపుల రాములు ఆలేటి రంగయ్య గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి

### స్థలం కేటాయించండి

### స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్



**నేటి సాక్షి గన్నేరువరం బుర్ర అంజయ్య గౌడ్:** గన్నేరువరం మండల కేంద్రంలో యువతకు స్ఫూర్తి పోరాట యోధుడు చత్రపతి శివాజీ విగ్రహానికి స్థలం మరియు అనుమతి ఇవ్వాలని కోరుతూ గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు గుండ నరహరి గౌడ్, కందాల నవీన్ గౌడ్, కొండ అన్వేష్, తాటికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు,

### చిన్నారులకు పండ్ల పంపిణీ..

### కౌన్సిలర్ దంపతులకు సన్మానం

**నేటి సాక్షి కోరుట్ల :**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని





పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని 22వ వార్డులో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల మధ్య కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా 22వ వార్డు నాయకులు, కార్యకర్తలు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులతో కాసేపు సరదాగా గడిపారు. వారి చదువు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులందరికీ స్వయంగా అరటిపండ్లను పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. కేసీఆర్ పుట్టినరోజును ఇలా సామాజిక దృక్పథంతో నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే కార్యక్రమంలో భాగంగా, ఇటీవల ఎన్నికైన 22వ వార్డు కౌన్సిలర్ టేకుల శిరీష-నరేష్‌లను అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరీ ఘనంగా సత్కరించారు. వార్డు అభివృద్ధిలో వారు చురుగ్గా పాల్గొనాలని కోరుతూ వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.మరోవైపు, సాయీశ్వరీ గారు ప్రతిష్టాత్మకమైన 'సావిత్రిబాయి పూలే బెస్ట్ ఉమెన్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ అవార్డు'లికు ఎంపికైనట్లు తెలుసుకున్న కౌన్సిలర్ దంపతులు, ఆమెను పేరుపేరునా అభినందించారు. ఆమె సాధించిన ఈ ఘనతకు గుర్తుగా ఆమెను కూడా శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమం మొత్తం ఎంతో ఆత్మీయంగా, స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# కోరుట్ల మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్లకు ఘన సత్కారం









- 31వ వార్డు మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ సుడిగాలి 'సత్కార పర్యటన'

**నేటి సాక్షి - కోరుట్ల, రాధారపు నర్సయ్య :** కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో తనతోపాటు కలిసి పోటీచేసి.. వారివారి వార్డుల్లో విజయం సాధించిన బీజేపీ కౌన్సిలర్లను 31వ వార్డు మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ ఘనంగా అభినందించారు. దురదృష్టవశాత్తు తాను విజయానికి కొద్ది దూరంలో ఆగిపోయినా.. తనతోటి సహచరులు విజయం సాధించడంతో మంగళవారం వారిని అభినందించేందుకు 'సుడిగాలి సత్కార యాత్ర' చేపట్టారు పెండెం గణేష్.పార్టీ విజయానికి కృషి చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు బీజేపీ కార్యకర్తలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లలో 5వ వార్డుకు సోరుపాక రమాదేవి-రమేష్, 7వ వార్డుకు గుగులావత్ శ్రీకాంత్, 11వ వార్డుకు కస్తూరి లక్ష్మీనారాయణ, 25వ వార్డుకు కలాల రాధ-సాయిచంద్, 27వ వార్డుకు ఇందూరి తిరుమల వాసు, 33వ వార్డుకు రుద్ర సుజాత-శ్రీనివాస్ లు విజయం సాధించారు. వీరందరికీ పెండెం గణేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విజయోత్సాహంలో భాగంగా పెండెం గణేష్ గెలుపొందిన కౌన్సిలర్లను శాలువా కప్పి సత్కరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా 31వ వార్డు బీజేపీ కార్యకర్తలు పార్టీ విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. కోరుట్ల పట్టణ అభివృద్ధికి బీజేపీ కౌన్సిలర్లు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'మీరు ఎప్పుడూ మా చైర్‌పర్సనే'!



- అభిమానుల భావోద్వేగం
- 26వ వార్డు కౌన్సిలర్ అన్నం లావణ్య-అనిల్ దంపతులకు ఘన సత్కారం
- శ్రీనివాస యూత్ ఆధ్వర్యంలో ఆహ్వానం

**నేటి సాక్షి, కోరుట్ల, రాధారపు నర్సయ్య :**కోరుట్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన 26వ వార్డు కౌన్సిలర్ అన్నం లావణ్య-అనిల్ దంపతులను శ్రీనివాస యూత్ సభ్యులు ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. మాజీ చైర్‌పర్సన్‌గా పట్టణ అభివృద్ధికి కృషి చేసిన ఈ దంపతులు మరోసారి ప్రజల ఆశీర్వాదంతో గెలిచినప్పటికీ, ఈసారి చైర్‌పర్సన్ పదవి వరించకపోవడం అభిమానుల్లో కొంత నిరాశ కలిగించింది. అయినప్పటికీ 'మీరు ఎప్పుడూ మా చైర్‌పర్సనే..' అంటూ యూత్ సభ్యులు భావోద్వేగంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. మాజీ చైర్‌పర్సన్‌గా అన్నం లావణ్య పట్టణాభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా యువత గుర్తు చేసుకున్నారు. పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన ఆమె మరోసారి బరిలోకి దిగి విజయం సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ ఎన్నికల అనంతరం చైర్‌పర్సన్‌గా ఎన్నికవుతారని అందరూ భావించినా, ఆ అవకాశం దక్కకపోవడం పట్ల కొద్దిసేపు సమావేశంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. శ్రీనివాస యూత్ సభ్యులు ఒకింత విచారం వ్యక్తం చేస్తూ 'మీరు మా హృదయాల్లో ఎప్పటికీ చైర్‌పర్సనే..'అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్నం లావణ్య-అనిల్ దంపతులు తమపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. 'పదవి వచ్చినా.. రాకపోయినా ప్రజాసేవే మా లక్ష్యం. ఎప్పుడైనా ఏ పని అవసరమైనా అందుబాటులో ఉంటాం..'అని హామీ ఇచ్చారు.పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని, యువత మద్దతు తమకు మరింత ఉత్సాహాన్నిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాట యోధుడికి ప్రజల ప్రేమాభిషేకం



- సేవా కార్యక్రమాలతో కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

**నేటి సాక్షి గజ్వేల్:** తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీకగా నిలిచిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణంలో సేవా స్ఫూర్తితో కూడిన కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని అభిమానులు సేవా దినంగా మార్చి, పలు సామాజిక కార్యక్రమాల ద్వారా తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉదయం ప్రార్థనలతో ప్రారంభమయ్యాయి. నల్లవాగు కేసరి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. అనంతరం పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి ను సందర్శించి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కూడా జన్మదిన వేడుకలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ సేవలను స్మరించుకున్నారు. గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి రూ.72 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందించిన ఈ సాయం కుటుంబ సభ్యులకు పెద్ద ఊరట కలిగించింది. ప్రజా సేవే కేసీఆర్ సిద్ధాంతమని, ఆ స్ఫూర్తితోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద అన్నదానం నిర్వహించారు. వందలాది మందికి భోజనం అందించి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమని, ఉద్యమ నాయకుడిగా ప్రజల్లో నమ్మకం నింపిన ఆయన, పాలనలో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపారని కొనియాడారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన చూపిన దూరదృష్టి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మహిళా నాయకులు, యువజన కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# పొలిటికల్ 'చిచ్చుబుడ్డి'!

**అలా వచ్చాడు.. ఇలా గెలిచాడు.. ● షార్ట్ టైంలోనే షాహెద్ 'లీడర్' బన్ చుకే!**

**● జస్ట్ 60 రోజుల్లో ప్రజాప్రతినిధి.. వైస్ చైర్మన్‌గా ఎదిగిన యువ నేత**

కేవలం 60 రోజులు.. రాజకీయాల్లో ఒక కొత్త ముఖం.. కానీ ఫలితం మాత్రం సంచలనం.! కోరుట్ల మున్సిపాలిటీ 30వ వార్డులో తొలి ప్రయత్నంలోనే 180 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి, ఆ వెంటనే మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని దక్కించుకున్న యువ నాయకుడు షాహేదుల్ అహద్ (షాహెద్) ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో 'చిచ్చుబుడ్డి'లా దూసుకొచ్చిన నేతగా నిలిచారు.! యువత రాజకీయాల్లోకి రావాలని పెద్దలు వేదికలపై చెబుతుంటే.. అదే మాటను కార్యరూపంలో చూపించిన 'యూత్ ఐకాన్'గా ఆయన పేరు మార్మోగుతోంది.! ఆ యువ 'ప్రజాప్రతినిధి-షాహెద్' పొలిటికల్ జర్నీ పై 'నేటి సాక్షి' షార్ట్ స్టోరీ.. ఇదీ.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)









## నామినేషన్ నుంచే నమ్మకం.!

హేమాహేమీలు 'టికెట్' దక్కించుకోవడం..ఆ టికెట్ 'బీ ఫామ్' అందుకునే వరకు పోటీలో ఉండడం ఎంత పెద్ద 'పంచాయతీ'యో.. రాజకీయ రంగంలో ఉన్నవారందరికీ తెలిసిన ముచ్చటనే.! కానీ, ఈ 'యంగ్ తరంగ్'.. రూటే సెపరేట్ లా ఉందని మొదటి నాడే తెలిసిపోయింది.! నామినేషన్ అనంతరం షాహెద్ చేసిన తొలి ప్రసంగమే ఆయన రాజకీయ దిశను స్పష్టంగా చూపించింది. 'తన వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే నా తొలి ప్రాధాన్యత..' అని ప్రకటించారు. 30వ వార్డు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఎద్దడి, వీధిదీపాల కొరత వంటి మౌలిక సమస్యలను ప్రస్తావిస్తూ 'ప్రతి గల్లీలో అభివృద్ధిని చేసి చూపిస్తా... మీ బిడ్డగా, మీ సేవకుడిగా అందుబాటులో ఉంటా..' అని ఇచ్చిన హామీ ప్రజల్లో విశ్వాసాన్ని నింపింది. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరుస్తానని స్పష్టం చేశారు.ఆ రోజు నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని షాహెద్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. వార్డులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.!

## 30వ వార్డులో పేలిన 'చిచ్చుబుడ్డి'.!

సౌమ్య స్వభావం, విద్యావంతుడు, యువ నాయకుడిగా షాహెద్ వార్డు ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రతి కుటుంబాన్ని కలుసుకున్నారు. సమస్యలపై స్పష్టమైన అవగాహనతో మాట్లాడడం, యువతతో పాటు మహిళల విశ్వాసాన్ని గెలుచుకోవడం ఆయన విజయానికి కీలక కారణాలయ్యాయి.'వార్డులో అందరివాడు' అనే పేరును సార్థకం చేస్తూ ప్రతి వర్గానికి చేరువయ్యే రాజకీయ శైలిని అవలంబించారు. అందరూ అనుకున్నట్టుగానే, కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో 30వ వార్డులో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన షాహెద్ 180 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. తొలి ప్రయత్నంలోనే ఇంత మెజారిటీ సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.!

## 60 రోజుల్లోనే 'లీడర్'.. 'వైస్ చైర్మన్' పదవి!

30 రోజుల్లో ఒక భాష నేర్చుకోవచ్చని పుస్తకాలు చెబుతాయేమో గానీ... 60 రోజుల్లో ప్రజాప్రతినిధిగా ఎదిగి, మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని కూడా దక్కించుకోవడం అరుదైన ఉదాహరణగా నిలిచింది.! షార్ట్ టైంలోనే 'లీడర్'గా గుర్తింపు తెచ్చుకున్న షాహెద్ ఎదుగుదల యువతకు స్ఫూర్తినిస్తోంది.'ఎవరో వస్తారు... ఏదో చేస్తారని ఎదురు చూడకుండా..', డైరెక్ట్ ఫీల్డ్‌లోకి దిగి విజయం సాధించవచ్చని ఆయన నిరూపించారు. ఇప్పటి జనరేషన్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటే మార్పు సాధ్యమని చూపించారు.

## 'యూత్ ఐకాన్'గా ఎదుగుతున్న నాయకుడు.!

కౌన్సిలర్ గా తన విజయం అనంతరం షాహెద్ మాట్లాడుతూ అభివృద్ధి, పారదర్శక పాలన, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకానికి తగినట్టుగా పనిచేస్తానని, 30వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ విజయంతో 30వ వార్డులో కాంగ్రెస్ పట్టు మరింత బలపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త తరం నాయకత్వానికి ప్రజలు స్పష్టమైన మద్దతు ఇచ్చారని విశ్లేషిస్తున్నారు.

## రోల్ మోడల్‌గా 'పొలిటికల్ చిచ్చుబుడ్డి'!

సంకల్పం ఉంటే కాలమే సరిపోతుందన్న సందేశాన్ని షాహెద్ ప్రయాణం చెబుతోంది. 60 రోజుల్లో ప్రజల హృదయాలను గెలుచుకుని, పదవిని సాధించి, వైస్ చైర్మన్‌గా ఎదిగిన ఈ యువ నేత ఇప్పుడు కోరుట్ల రాజకీయాల్లో 'యంగ్ డైనమైట్'గా నిలిచారు.యువత రాజకీయాల్లోకి రావాలని చెప్పే వేదికల ప్రసంగాలకు జీవం పోసిన ఉదాహరణగా షాహెద్ కథ నిలుస్తోంది. మార్పు కోరుకునే యువతకు ఆయన ఓ స్ఫూర్తి.. ఓ రోల్ మోడల్.. ఓ నిజమైన 'పొలిటికల్ చిచ్చుబుడ్డి'!

